


ESTD : 1999

# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

## ఉమ్మడి నల్గొండ జిల్లా

గురువారం 28-05-2026 | పేజీలు :08


## వడదెబ్బపై ప్రజలకు విస్తృత అవగాహన

**నడిగూడెం, మే 27 ( విజన్ ఆంధ్ర ):**



మండల పరిధిలోని సిరిపురం పల్లె దవాఖాన ఆధ్వర్యంలో బుధవారం వడదెబ్బ నివారణపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వేసవి తీవ్రత దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగాఉండాలని వైద్య సిబ్బంది సూచించారు.బయటకు వెళ్లే సమయంలో తప్పనిసరిగా గొడుగు, టోపీ వినియోగించడంతో పాటు కాటన్ దుస్తులు ధరించాలని తెలిపారు.అలాగే తరచుగా మంచినీళ్లు, మజ్జిగ, నిమ్మరసం వంటి ద్రవ పదార్థాలు తీసుకోవా లని సూచించారు.వడదెబ్బ లక్షణాలు కనిపించిన వెంటనే సమీప ఆసుపత్రిని సంప్రదించాలని కోరుతూ ప్రజలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్ మాదవరపు విజయకుమారి, ఆశా వర్కర్లు గుంటి ధనలక్ష్మి, కొత్తపల్లి ఉమారాణి, కాంపాటి అరుణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల భద్రతే ధ్యేయం

### నకిలీ విత్తనాల్లా ప్రమాదాలు ఉండొద్దు

### కలెక్టర్ బి. చంద్రశేఖర్



**ఉమ్మడి నల్లగొండ జిల్లా బ్యూరో, మే 27 (విజన్ ఆంధ్ర)**

పరిశ్రమలలో పనిచేసే కార్మికుల భద్రతే ధ్యేయంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్, జిల్లా సంక్షోభ కమిటీ చైర్మన్ బి. చంద్రశేఖర్ అన్నారు.బుధవారం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి క్రైసిస్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు పారిశ్రామిక యాజమాన్యాలు, ట్రాన్స్‌పోర్ట్,లారీ అసోసియేషన్, ఎన్డీఆర్ఎఫ్,ఫైర్,పోలీస్, రెవెన్యూ తదితర శాఖల అధికారులు,ఐఎన్టీయూసీ సంఘాల ప్రతినిధులు హాజరయ్యారు.
ఇటీవల జిల్లాలోని పరిశ్రమల్లో సంభవించిన ప్రమాదాలను ప్రస్తావిస్తూ, ఇకపై అలాంటి సంఘటనలు జరగకుండా చూడాలని,ఒకవేళ జరిగినప్పుడు తీసుకోవాల్సిన చర్యలపై కమిటీ ఆలోచించాలన్నారు. కార్మికుల భద్రతతో పాటు మ్యానుఫ్యాక్చరింగ్ సేఫ్టీ కూడా ముఖ్యమని,ప్రతి కంపెనీ వారంలోగా సేఫ్టీ ఆడిట్ నివేదికలను సమర్పించాలని ఆదేశించారు. ఫ్యాక్టరీ లలో ఎంతమంది కార్మికులు పని చేస్తున్నారో ఖచ్చితమైన వివరాలు సమర్పించాలని, కార్మికులు ఫ్యాక్టరీలో అడుగుపెట్టే ముందు సెక్యూరిటీ డెస్క్ వద్దనే అటెండెన్స్ రిజిస్టర్ ఏర్పాటు చేయాలన్నారు. ప్రమాదాలు జరిగినప్పుడు ఎంతమంది చిక్కుకున్నారో (మిగతావార్త 2వ పేజీలో )

## గ్రామాల అభివృద్ధికి సమష్టి కృషే కీలకం





### రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ దాన కిషోర్

### లక్ష్యాల సాధనలో నల్గొండ జిల్లా పురోగతిపై అభినందనలు

### గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రణాళికలు

**నల్గొండ, మే 27(విజన్ ఆంధ్ర);**

గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడు గ్రామీణ స్థూల జాతీయోత్పత్తి పెరుగుతుందని రాష్ట్ర పంచాయతీరాజ్,గ్రామీణాభివృద్ధి శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ దానకిషోర్ అన్నారు.ఒకరోజు నల్గొండ జిల్లా పర్యటనలో భాగంగా బుధవారం ఆయన చినకాపర్తి, నార్కెట్‌పల్లి గ్రామాలలో అమలు చేస్తున్న ఉపాధి హామీ,జలసంచాయ్ జన భాగిదారి తదితర పథకాల పనులను తనిఖీ చేశారు.అంతేకాక నల్గొండ జిల్లా కేంద్రంలోని ఎస్ఎల్బీసీ వద్ద ఉన్న ఇందిరా మహిళా శక్తి పెట్రోల్ పంపు నిర్మాణ పనులను, మహిళా సూపర్ బజార్ ప్రతిపాదిత స్థలాన్ని పరిశీలించారు.అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఎంపీడీవోలు, ఏపీవోలు,పంచాయతీ రాజ్ అధికారులతో ఉపాధి హామీ,జల శక్తి అభియాన్, జల్ సంచయ్ జన్ భాగిదారి పథకాలపై సమీక్షించారు. నల్గొండ జిల్లా అత్యధికంగా లక్షా 23 వేల పని దినాలు కల్పించి రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలవడం పట్ల జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, ఎంపీడీవోలను ఆయన అభినందించారు.జిల్లాలో 17 ఎంపీడీవో పోస్టులు ఖాళీగా ఉన్నప్పటికీ లక్ష్యాల సాధనలో మంచి పురోగతిని తీసుకురావడం పట్ల పంచాయతీరాజ్ వింగ్ ను అభినందిస్తూ ఇదే ఒరవడిని కొనసాగించాలన్నారు. జిల్లాలో 941 గ్రామ సమస్య భవనాలు,14 ఫుడ్ స్టోరేజ్ గోదాములు చేపట్టడం,స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారా రైస్ మిల్లుల నిర్వహణకు స్థలాలు మంజూరు కావాలని కోరడం అభినందనీయమని తెలిపారు.గ్రామ సమాఖ్య భవనాల నిర్మాణాలను నవంబర్ లోపు పూర్తి చేయాలని ఆదేశించారు.ఎంపీడీవోలు గ్రామాలను అభివృద్ధిలోకి తీసుకురావాలని,ఇందుకోసం గ్రామ కార్యదర్శులు,జెడ్పీ సీఈఓ, డీఆర్డీఓ, పంచాయతీరాజ్, ఆర్డబ్ల్యూఎస్,ఎస్ఈ లందరూ ఒక బృందంగా ఏర్పడి సమిష్టి నాయకత్వంతో పని చేయాలని సూచించారు.ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా ఆర్గానిక్ వ్యవసాయానికి (మిగతావార్త 2వ పేజీలో )

## నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

### వానాకాలం సాగుపై సమీక్ష. నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందించాలి

### నానో యూరియాను ప్రోత్సహించాలి

### కలెక్టర్ బి. చంద్రశేఖర్ హెచ్చరిక

**ఉమ్మడి నల్లగొండ జిల్లా బ్యూరో, మే 27 (విజన్ ఆంధ్ర):**



వానాకాల పంటల సాగులో రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలని, నకిలీ విత్తనాలు విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ హెచ్చరించారు.బుధవారం ఉదయాదిత్య భవన్‌లో వ్యవసాయ, హార్టికల్చర్ శాఖల ఆధ్వర్యంలో ఎరువుల దుకాణాల యజమానులు,వ్యవసాయ అధికారులు,ఏఈవోలతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు.రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందేలా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని,నకిలీ విత్తనాలపై రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.నకిలీ విత్తనాలపై సమాచారం ఉంటే వెంటనే తెలియజేయాలని కోరారు.రైతులు వరి సాగుపై మాత్రమే ఆధారపడకుండా ప్రత్యామ్నాయ పంటల వైపు మళ్లేలా అవగాహన కల్పించాలని సూచించారు. యూరియా వినియోగాన్ని తగ్గించి నానో యూరియాను ప్రోత్సహించేలా చర్యలు తీసుకోవాలని,రైతులకు దాని వినియోగంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని చెప్పారు. ఏఎంఆర్పీ కెనాల్ లైనింగ్ పనులు జరుగుతున్న నేపథ్యంలో బావుల కింద సాగు చేసుకునే విధానాలపై రైతులకు సూచనలు ఇవ్వాలని,ఏ ఒక్క రైతు ఇబ్బందులు పడకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.హార్టికల్చర్ పంటల్లో మునగాకు సాగును ప్రోత్సహించాలని,రైతులకు వానాకాల పంటలపై పూర్తి వివరాలు తెలియజేయాలని చెప్పారు.ఫార్మర్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను వేగవంతం చేసి ప్రతిరోజూ 6 వేల నమోదులు పూర్తి చేసేలా లక్ష్యంతో పనిచేయాలని అధికారులను ఆదేశించారు.రైతులను మోసం చేసే నకిలీ విత్తనాల వ్యాపారులపై కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు.ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రవణ్,జిల్లా ఉద్యాన అధికారి సుభాషిని, తెలంగాణ సీడ్స్ రీజనల్ మేనేజర్ కృష్ణవేణి, వ్యవసాయ అధికారులు హాజరయ్యారు.

## పెండింగ్ దరఖాస్తులను 15 రోజులలో పూర్తి చేయాలి

**సూర్యాపేట మే 27:(విజన్ ఆంధ్ర)**



సాదా బైనమా, రెవిన్యూ సదస్సు లో వచ్చిన దరఖాస్తులను, గ్రీవెన్స్ భూభారతి దరఖాస్తులు అన్నీ కూడా 15 రోజులలో పూర్తి చేసి నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ వి సి హాల్ నుండి జిల్లాలోని తాసిల్దార్లు, ఆర్డీవోలతో వెబ్ఎక్స్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పెండింగ్ లో ఉన్న సాదా బైనమా, రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను అలాగే గ్రీవెన్స్, భూభారతి లో వచ్చిన దరఖాస్తులను పెండింగ్ లో పెట్టకుండా 15 రోజులలో పూర్తి చేసి నివేదిక సమర్పించాలని కలెక్టర్ ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ బి హరి సింగ్, ఈ సెక్షన్ సూపరింటెండెంట్ సాయి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్లు నుండి ధాన్యాన్ని వెంటనే తరలించాలి

బీబీనగర్,మే 27,(విజన్ ఆంధ్ర)



ప్రభుత్వాలకు ముందు చూపు లేకపోవడంతోనే మార్కెట్లలో ధాన్యం నిల్వ ఉంటుందని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి అన్నారు. వెంకిర్యాల గ్రామంలో పిఎసిఎస్ నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో పరిశీలించారు. ఈ సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ మార్కెట్ కు ధాన్యం తీసుకువచ్చి నెల రోజులు గడుస్తున్నా కొనుగోలు కాకపోవడంతో రైతులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అకాల వర్షాలతో మార్కెట్లో ఉన్న ధాన్యంతడిసి మొలకెత్తుతున్న పరిస్థితులుదాపురించాయని అన్నారు. ముఖ్య మంత్రి నుండి ఎమ్మెల్యే వరకు మాటలు చెబుతున్నారే తప్ప ఆచరణలో అమలు కావడం లేదని అన్నారు. కేంద్రంలో అధికారంలోఉన్న బిజెపి తాను చేయాల్సిన పని చేయకుండా మార్కెట్లు సందర్శించడం, బాధ్యతా రాహి త్యంగా మాట్లాడడం రైతులను మోసం చేసినట్టే అవుతుందని అన్నారు. రైస్ మిల్లులలో తయారైన బియ్యాన్ని కేంద్రం సేకరించకుండా సమస్యను జఠిలం చేసి, పైగా రైతులను ఉద్ధరిస్తున్నట్టుగా చెప్పటం సిగ్గుచేటన్నారు. కేంద్రంపై ఒత్తిడి చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం అనాలోచితంగా ఏదితోస్తే అది మాట్లాడడం సరైంది కాదని అన్నారు. ఈసారి ధాన్యం దిగుబడి బాగా వచ్చిందని, దాని ద్వారా ఇబ్బందులు ఎదురవుతున్నాయని చెప్పడం అవివేకం అన్నారు. వచ్చే మూడేళ్లలో మీ ప్రభుత్వం ఉన్నా, ఏ ప్రభుత్వం వచ్చినా సాగు విస్తీర్ణం పెరిగి, ధాన్యం దిగుబడి పెరుగుతుందని అందుకు తగ్గట్టుగా ధాన్యాన్ని నిల్వ చేయడం కోసం గోదాముల నిర్మాణం చేసే విషయం మరిచిపోయి కేంద్రం మీద రాష్టం, రాష్టం మీద కేంద్రం మాట్లాడి తప్పించుకోవడం సరైనది కాదని అన్నారు. ఇప్పటికైనా భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ప్రతి గ్రామంలో అవసరాన్ని బట్టి గోదాములను నిర్మించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బండారు శ్రవణ్ కుమార్ నాయకులు గాడి శ్రీనివాస్, బండారు శ్రీరాములు, నిర్వాహకురాలు చింతల సంతోష, రైతులు కొండ శ్రీనాథ్ రెడ్డి, మంద యాదగిరి, మేకల అంజయ్య, చింతల అమృత, ఎదులాబాద్ మల్లేశ, మాదారం అంజయ్య, బర్ల శ్రీకాంత్, ఆకుల నరసింహ, జంగ బాలరాజు, నాశపోయిన సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు చేస్తే కఠిన చర్యలు

గుండాల, మే 27 (విజన్ ఆంధ్ర):



గుండాల మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పోష్ యాక్ట్--2013, బాల్య వివాహాల నివారణపై అవగాహన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా గుండాల ఎస్సై శోభన్ బాబు మాట్లాడుతూ బాల్య వివాహాలు చట్ట విరుద్ధమని, ఇటువంటి వివాహాలు నిర్వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మండలంలో బాల్య వివాహాలు జరగకుండా ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.వధూవరుల వయస్సు ధృవీకరణ పత్రాలు పరిశీలించిన తరువాతే వివాహాలు నిశ్చయించాలని తెలిపారు.18 సంవత్సరాలు నిండిన బాలికలకు, 21 సంవత్సరాలు నిండిన బాలురకు మాత్రమే వివాహాలు జరపాలని స్పష్టం చేశారు. ఈ విషయంలో చర్చి ఫాదర్లు, ముస్లిం పెద్దలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. పనిచేసే చోట మహిళలు లైంగిక వేధింపులకు గురైతే వెంటనే హెల్ప్‌లైన్ నంబర్లకు ఫిర్యాదు చేయాలని సూచించారు.(100),(112),(181),(1098) హెల్ప్‌లైన్ సేవల గురించి వివరించారు. బాల్య వివాహాల వల్ల బాలికల ఆరోగ్యం, విద్య, భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ నీలిమ ఎంపీఓ సలీం సీడీపీఓ నాజీ సర్పంచ్ దేవనబోయిన ఐలయ్య ఉపసర్పంచ్ ఆవుల సాయి కుమార్ సూపర్వైజర్లు షమీమ్ యాకుబ్ పాషా అనిల్ కుమార్ పాస్టర్ వెంకటేశ్వర్లు అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## ప్రజా ప్రభుత్వ పథకాలను, అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లాలి ఎమ్మెల్యే మందుల సామేల్..

నూతనకల్, మే 27 (విజన్ ఆంధ్ర)



ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలను,జరుగుతున్న అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లాలని జరుగుతున్న ప్రతి ఒక్క అభివృద్ధి పని ప్రజలకు తెలియాలని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని యడవల్లి ఆవాస గ్రామమైన గుండ్ల సింగారం వద్దగల పాలేరు వాగుపై 13 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి మాట్లాడారు.సూర్యాపేట నూతనకల్,దంతాలపల్లి ప్రధాన రహదారి పై గత 70 సంవత్సరాల క్రితం నిర్మించిన బ్రిడ్జి శిథిలావస్థకు చేరడంతో వర్షాకాలం వచ్చిన సమయంలో నీరు బ్రిడ్జ్ మీదుగా ప్రవహించడంతోపాటు బ్రిడ్జికి గల స్లాబు పెచ్చులు ఊడిపోయి సువ్వలు బయటికి కనిపించడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ప్రజలు భయంతో ప్రయాణం చేయడం గమనించి రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి, రోడ్లు,భవనాల, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిలకు బ్రిడ్జి దుస్థితిని తెలియజేసి హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి సహకరించాలని కోరడంతో వారు హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి సహకరించినట్లు వారు తెలిపారు.సహకరించిన మంత్రులకి తుంగతుర్తి నియోజకవర్గ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు. వర్షాకాలం సమీపిస్తున్నందున బ్రిడ్జి నిర్మాణ పనులను త్వరితగతిన చేపట్టి పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు.ఉమ్మడి నల్లగొండ, వరంగల్, ఖమ్మం జిల్లాలకు ఇది ప్రధాన రహదారి కావడంతో ప్రయాణికులకు ఇబ్బందులు ఏర్పడతాయని,త్వరితగతిన నిర్మాణ పనులను పూర్తి చేయాలని ప్రజల రవాణాకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా జాగ్రత్తలు వహించాలని అధికారులకు సూచించారు .ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందనీ, ప్రజా ప్రభుత్వ పాలనలో జరుగుతున్న అభివృద్ధి పనులను సంక్షేమ పథకాలను గురించి ప్రతి ఒక్క కార్యకర్త ప్రజలకు తెలియజేయాలని పేర్కొన్నారు. పని చేసి చూపించడంతోపాటు ప్రజలకు ఆ పనుల గురించి తెలియజేసినట్లయితే ప్రభుత్వం పై ప్రజలకు గౌరవం పెరుగుతుందని అన్నారు. అనంతరం తెలంగాణ ఉద్యమంలో తనతో పాటు చురుగ్గా పాల్గొని సహకరించిన తన సహచరుడు తీగల మల్లారెడ్డిని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి,వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, పిఎసిఎస్ చైర్పర్సన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి,తుంగతుర్తి పిఎసిఎస్ చైర్మన్ గుడిపాటి సైదులు,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పసుల అశోక్ యాదవ్, తుంగతుర్తి సేవాదళ్ అధ్యక్షులు పాల్వాయి నాగరాజు, సర్పంచులు జటంగి సరిత కృష్ణ యాదవ్,గుగులోతు కృష్ణ నాయక్,అనంతుల శ్రీనివాస్,పాండవుల లింగన్న, మండల ప్రధాన కార్యదర్శి బంటు బద్రి,జిల్లా నాయకులు కట్ట మల్లారెడ్డి,దరిపల్లి వీరన్న, ఎలిమినేటి కృష్ణ ప్రశాంత్, నకిరేకంటి వెంకన్న,గుణగంటి వెంకన్న,ఇరుగు కిరణ్ కుమార్, తహసిల్దార్ శ్రీనివాసరావు,ఎంపీడీవో సునీత, ఈ ఈ,డి ఈ, ఏఈ లు, ఆయా శాఖల అధికారులు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,నాయకులు పాల్గొన్నారు.

## బక్రీద్ పండుగ శుభాకాంక్షలు

దేవరకొండ, మే 27 (విజన్ ఆంధ్ర):



భక్తికి, త్యాగానికి ప్రతీక బక్రీద్ పండుగ అని దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పేర్కొన్నారు. బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. భక్తి, శ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో బక్రీద్ పండుగను జరుపుకోవాలని సూచించారు. దైవ ప్రవక్త ఇబ్రహీం మహోన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ ముస్లింలు బక్రీద్ పండుగను జరుపుకుంటారని అన్నారు. పేదల పట్ల జాలి, దయ కలిగి ఉండటమే బక్రీద్ ఇచ్చే సందేశమన్నారు. అల్లాహ్ ఆశీస్సులు ప్రజలందరికీ ఎల్లప్పుడూ ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

## గ్రామాల అభివృద్ధికి సమష్టి కృషే కీలకం

ఉన్న డిమాండ్ దృష్ట్యా స్వయం సహాయక సంఘాలు అటువైపు అడుగులు వేయాలని,డైరీ,కూరగాయల సాగుతో ఆదాయం పెంచుకోవచ్చని చెప్పారు.రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో గ్రామీణాభివృద్ధికి 34 వేల కోట్ల రూపాయలు కేటాయించిందని, ముఖ్యమంత్రి 8000 గ్రామ సమాఖ్య భవనాల నిర్మాణానికి శంకుస్థాపన చేశారని,గ్రామాలను స్వయం సమృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు.గడచిన 2 సంవత్సరాలలో స్వయం సహాయక మహిళా సంఘాలకు రాష్ట్ర ప్రభుత్వం 65 వేల కోట్ల రూపాయల రుణాలు ఇచ్చిందని, త్వరలోనే పెండింగ్‌లో ఉన్న 300 కోట్ల నిధులు విడుదల చేసి, ఖాళీగా ఉన్న ఇంజనీర్ పోస్టులను భర్తీ చేస్తామని చెప్పారు. దేశంలోనే మొదటిసారిగా గ్రామాల్లో 7000 కిలోమీటర్ల బీటీ రహదారుల నిర్మాణం చేపట్టనున్నట్లు ఆయన వెల్లడించారు. జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ జిల్లాలో ఉపాధి హామీ,మహిళా శక్తి పెట్రోల్ పంపులు,సోలార్ ప్రాజెక్టులు,ఆర్టీసీ బస్సుల నిర్వహణ వంటి కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో పంచాయతీరాజ్ శాఖ స్పెషల్ కమిషనర్ లక్ష్మి,జాయింట్ కమిషనర్ నరసింహులు,డీఆర్డీఓ శేఖర్ రెడ్డి,జెడ్పీ సీఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల భద్రతే ధ్యేయం

తెలుసుకునేందుకు ఇది ఉపయోగపడుతుందని చెప్పారు.ప్రతి ప్రాణం ముఖ్యమని, ప్రమాదవశాత్తు ఎవరైనా మరణిస్తే నష్టపరిహారం,ప్రతి కార్మికునికి కనీస వేతనం చెల్లించే బాధ్యత యాజమాన్యాలదేనని స్పష్టం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల కనీస వేతనాలను పెంచిన విషయాన్ని గుర్తు చేశారు.పీఎఫ్,ఈఎస్ఐ,ఆరోగ్య అంశాలపై ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని,నిర్లక్ష్యం ఉండకూడదని హెచ్చరించారు.ప్రమాదం సంభవించినప్పుడు తక్షణమే సమాచారం చేరవేసేలా అందరూ సమన్వయంతో కృషి చేయాలని,ఇందుకు స్థానిక క్రైసిస్ గ్రూపును ఏర్పాటు చేయాలని పరిశ్రమల శాఖ అధికారులను ఆదేశించారు.వైటీపీఎస్ చీఫ్ ఇంజనీర్ విజయకుమార్: ఇటీవల వైటీపీఎస్ మూడవ యూనిట్లో సంభవించిన ప్రమాదం సందర్భంగా తీసుకున్న చర్యలను వివరించారు.

ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ శ్రీదేవి జిల్లా క్రైసిస్ కమిటీ విధి విధానాలు,ఇటీవల నోస్ కంపెనీలో సంభవించిన ప్రమాద సంఘటనలపై వివరించారు.ఎన్డీఆర్ఎఫ్ కమాండెంట్ దామోదర్ సింగ్ ప్రమాదాలు సంభవించినప్పుడు అందరూ సమన్వయంతో,చురుకుగా పని చేయాలని సూచించారు.ఐఎన్టీయూసీ రాష్ట్ర జనరల్ సెక్రటరీ నాగన్న ప్రమాదాలు సంభవించే ఆస్కారం ఉన్న కంపెనీలను ముందుగానే గుర్తించి చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వం పెంచిన కనీస వేతనాలు అమలయ్యేలా చూడాలని కోరారు.లారీ అసోసియేషన్ ప్రతినిధి దుర్గాప్రసాద్: కెమికల్స్ తీసుకెళ్లే ట్యాంకర్లపై ఏ కెమికల్ తీసుకెళ్తున్నారో పెద్ద అక్షరాలతో రాయాలని,రియాక్టర్స్ వద్ద పనిచేసే వారికి సమయపాలన తప్పనిసరి చేయాలని, ట్యాంకర్లు ఫుల్‌గా నింపి పంపాలని,అన్ని ఫ్యాక్టరీల వద్ద అంబులెన్స్ సిద్ధంగా ఉంచాలని సూచించారు.స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్,నల్గొండ ఆర్డీఓ వై.అశోక్ రెడ్డి, జిల్లా క్రైసిస్ కమిటీలోని అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

## బక్రీద్‌కు పకడ్బందీ ఏర్పాట్లు

### ఈద్గాను సందర్శించిన ఎస్పీ శరత్ చంద్ర పవార్

ఉమ్మడి నల్లగొండ జిల్లా బ్యూరో, మే 27 (విజన్ ఆంధ్ర)



బక్రీద్ పండుగ సందర్భంగా మునుగోడు రోడ్డులోని ఈద్గా ప్రాంగణాన్ని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మంగళవారం సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు.బక్రీద్ పండుగను పురస్కరించుకొని ఈద్గా వద్ద చేపట్టిన ఏర్పాట్లను ఎస్పీ పరిశీలించారు.ప్రార్థనలకు భారీ సంఖ్యలో ముస్లిం సోదరులు హాజరయ్యే అవకాశమున్న నేపథ్యంలో భద్రతా చర్యలు, ట్రాఫిక్ నియంత్రణ,పార్కింగ్ సౌకర్యాలు, తాగునీరు,పరిశుభ్రత తదితర అంశాలపై సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకునేలా పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టిందని తెలిపారు.ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని,ప్రజలు పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు.పండుగ సందర్భంగా సామరస్య వాతావరణాన్ని కాపాడాలని, యువత సోషల్ మీడియా వేదికగా అసత్య ప్రచారాలు, రెచ్చగొట్టే పోస్టులు చేయకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి, ఎస్బీ సీఐ ఆది రెడ్డి,1 టౌన్ సీఐ రాజశేఖర్ రెడ్డి,జిల్లా గ్రంథాలయ చైర్మన్ హఫీజ్ ఖాన్, డిప్యూటీ మేయర్ ఆమేర్,కార్పొరేటర్లు, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

## పాఠశాల విద్యను గాలికి వదిలేసిన రాష్ట్ర ప్రభుత్వం

ఉమ్మడి నలగొండ జిల్లా బ్యూరో, మే 27,(విజన్ ఆంధ్ర)



రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్యను పూర్తిగా గాలికి వదిలేసిందని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఎబివిపి) నల్గొండ జిల్లా కన్వీనర్ కొంపల్లి సూర్య ఆరోపించారు.ఎబివిపి నల్గొండ నగర శాఖ ఆధ్వర్యంలో మంగళ వారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేట్ విద్యాసంస్థలు బ్రాండ్ల పేరిట ఫీజు నియం త్రణ చట్టాన్ని తుంగలో తొక్కుతూ నర్సరీ విద్యార్థులకు లక్షల్లో ఫీజులు వసూలు చేస్తున్నాయని అన్నారు.పుస్తకాలు, యూనిఫాంల పేరిట,బస్సు సౌకర్యం పేరిట అడ్డదారిన వేల రూపాయలు వసూలు చేస్తున్నారని, ఫిట్‌నెస్ లేని బస్సులను నడుపుతూ విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడు తు న్నారని ఆరోపించారు. మరోవైపు ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాలు, వసతి గృహాలు అరకొర వసతులు,సౌకర్యాలతో నరక కూపాల్లా ఉన్నాయని విమర్శించారు.మరో రెండు వారాల్లో పాఠశాలలు పునఃప్రారంభం కాబోతున్నా ఇంకా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఇచ్చే పాఠ్య పుస్తకాల ఊసే లేదని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేట్ విద్యా సంస్థల విద్యా వ్యాపారాన్ని అరికట్టాలని, ప్రభుత్వ పాఠశాలలను మెరుగుపరుస్తూ రాష్ట్రం లో ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాలు,వసతి గృహాల వసతులను అభి వృద్ధి పరచాలని డిమాండ్ చేశారు. పాఠశాల విద్యలోని ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని,లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఎబివిపి భారీ విద్యార్థి ఉద్య మం చేస్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎబివిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శంకర్, జయేందర్,లక్ష్మి నివాస్,సిద్ధు, హరిచరణ్,మల్లికార్జున్, తనీష్, బద్రీనాథ్,విష్ణు,నవదీప్ తదితరులు పాల్గొన్నారు.

## పొలాల్లో వరి కొయ్యలకు నిప్పు పెడితే కఠిన చర్యలు తప్పవు

నాగార్జునసాగర్ ,మే27 (విజన్ ఆంధ్ర):



రైతులు పొలాల్లో వరి కొయ్యలకు నిప్పు పెట్టడం వల్ల మానవాళికి ఎంతో ముప్పు పొంచి ఉందని పెద్దవూర సబ్ ఇన్స్పెక్టర్ (ఎస్ఐ) గోపాల్ రావు హెచ్చరించారు.ఈసందర్భంగా మాట్లాడుతూ రైతులు పంట కోతల అనంతరం మిగిలిపోయిన వరి కొయ్యలను తగలబెట్టడం వల్ల పర్యావ ణానికే కాకుండా,ప్రజల ప్రాణాలకు,ఆస్తులకు తీవ్ర నష్టం వాటిల్లుతోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.ఎస్ఐ గోపాల్ రావు మాట్లాడిన ముఖ్యాం శాలు మంటలు వ్యాపించే ప్రమాదం ప్రస్తుతం వేసవి కాలం కావడం,వేడి గాలుల తీవ్రత ఎక్కువగా ఉండటం వల్ల వరి కొయ్యలకు పెట్టే నిప్పు వేగంగా వ్యాపించే అవకాశం ఉంది.దీనివల్ల సమీపంలోని గడ్డివాములు, ఇండ్లు అంటుకుని భారీ ఆస్తి నష్టం జరిగే ప్రమాదం ఉందని హెచ్చరిం చారు. పొలాల్లో వరి కొయ్యలకు నిప్పు పెట్టడం వల్ల ఎలాంటి అనర్థాలు, ప్రమాదాలు జరిగినా బాధ్యులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుం టామని స్పష్టం చేశారు, వడదెబ్బపై జాగ్రత్త ఎండ తీవ్రత విపరీతంగా ఉన్నందున ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని, వడదెబ్బకు గురికాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.పిల్లల పై నిఘా ఉంచాలి వేసవి సెలవుల నేపథ్యంలో పిల్లలు ఈత కోసం బావులు, చెరు వులు, కాలువల దగ్గరకు వెళ్లకుండా తల్లిదండ్రులు ఎల్లప్పుడూ కనిపెట్టు కుని ఉండాలని, ప్రమాదాల బారిన పడకుండా చూసుకోవాలని కోరారు. గమనిక వరి కొయ్యలను తగలబెట్టడం వల్ల భూమిలో ఉండే మిత్రపురు గులు చనిపోయి భూసారం దెబ్బతింటుంది. కాబట్టి రైతులు ప్రత్యామ్నాయ పద్ధతులను పాటించాలని, పర్యావరణాన్ని, గ్రామాల భద్రతను కాపా డటం లో పోలీసుశాఖకు సహకరించాలని ఎస్ఐగోపాల్‌రావు విజ్ఞప్తి చేశారు .

## 40 రోజుల ఎమ్మార్పీఎస్ గో టు విలేజ్ కార్యక్రమం

గరిడేపల్లి, మే 27 విజన్ ఆంధ్ర:



ఎస్సీ వర్గీకరణ సాధన కోసం పోరాడిన పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు 40 రోజుల "గో టు విలేజ్" కార్యక్రమాన్ని నిర్వహించ నున్నట్లు ఎమ్మార్పీఎస్ గరిడేపల్లి మండల అధ్యక్షుడు కొత్తపల్లి రవి తెలి పారు. ఈ మేరకు మంగళవారం గరిడేపల్లి మండల కేంద్రంలో ఎమ్మార్పీ ఎస్ మండల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ, 30 ఏళ్ల పోరాట ఫలితంగా సాధించిన ఎస్సీ వర్గీకరణ సత్ఫలితాలు అందరికీ చేరాలంటే విద్య అత్యంత కీలకమని అన్నారు. చదువును ఆయుధంగా మలుచుకుని విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరాలని పిలుపునిచ్చారు. మధ్యలో చదువు మానేసిన విద్యార్థులను తిరిగి పాఠశాలల్లో చేర్పించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.సబ్బండ వర్గాల అభివృద్ధికి విద్య, ఉద్యోగం, రాజకీయ రంగాల్లో ఎదుగుదల అవసరమని పేర్కొన్నారు. ఎస్సీ వర్గీకరణ ద్వారా లభించే ప్రయోజనాలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని సూచించారు. మాదిగ అమరుల ఆశయ సాధనకే ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి బరిగల సతీష్, ప్రచార కార్యదర్శి కడప వీరస్వామి, కోఆర్డినేటర్ కుర్రి వెంకన్న, నకిరేకంటి రవి, ఆలంపల్లి శేఖర్, ఎంఎస్ఎఫ్ మండల ఉపాధ్యక్షుడు కొత్తపల్లి పవన్, పిట్ట వెంకటేష్, మాచర్ల కనకయ్య, మచ్చ వేణు, మచ్చ ఆదాం తదితరులు పాల్గొన్నారు.

## మాచారం ఎక్స్ రోడ్ వద్ద వాహన తనిఖీలు

పెన్ పహాడ్, మే 27( విజన్ ఆంధ్ర):



మండల పరిధిలోని మాచారం ఎక్స్ రోడ్ వద్ద బుధవారం పోలీసులు విస్తృత నాకాబందీ నిర్వహించారు. మండల ఎస్సై కస్తాల గోపికృష్ణ ఆధ్వర్యంలో సిబ్బందితో కలిసి ఈ తనిఖీలు చేపట్టారు.ప్రజా రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా ఈ ప్రత్యేక తనిఖీలు నిర్వహించినట్లు పోలీసులు తెలిపారు. నాకాబందీలో భాగంగా ఆ మార్గంలో ప్రయాణించే ప్రతి ఒక్క వాహనాన్ని పోలీసులు క్షుణ్ణంగా పరిశీలించారు. వాహన పత్రాలను తనిఖీ చేయడంతో పాటు ప్రయాణికులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. శాంతిభద్రతల పరిరక్షణకు, నేరాల నియంత్రణకు ప్రజలు, వాహనదారులు పోలీసు సిబ్బందికి పూర్తిస్థాయిలో సహకరిం చాలని ఈ సందర్భంగా ఎస్సై కోరారు.

## జర్నలిస్టుల జిల్లా మహాసభను జయప్రదం చేయాలి

నకిరేకల్, మే 28(విజన్ ఆంధ్ర ):



జూన్ 3 వ తేదీన నకిరేకల్ పట్టణంలోని వినాయక బంకెట్ హాల్ లో జరిగే టి యు డబ్ల్యూ జే ( ఐజేయు ) జిల్లా మహాసభను జయప్రదం చేయాలని సంఘం నకిరేకల్ నియోజకవర్గ అధ్యక్షుడు చెరుకు సతీష్ తెలిపారు. బుధవారం నాడు ఉదయం నకిరేకల్ జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ మహాసభకు నకిరేకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ వేముల వీరేశం , ప్రెస్ అకాడమీ చైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డి , టి యూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. రామ నారాయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పీ. ప్రభాకర్ రెడ్డి హాజరవుతున్నారని తెలిపారు. మహాసభకు జిల్లా నలుమూలల నుంచి జర్నలిస్టులు తరలిరావాలని పిలుపునిచ్చారు. నల్లగొండ జిల్లాలో నిర్వహిస్తున్న సభ్యత్వ నమోదు క్యాంపెయిన్ కు ప్రింట్,ఎలక్ట్రాన్ మీడియా, చిన్న పత్రికలు, ఫోటో జర్నలిస్టులు,వీడియో జర్నలిస్టుల నుంచి అనూహ్యమైన స్పందన లభిస్తోందన్నారు.జిల్లాలోని ప్రతి జర్నలిస్టు హక్కుల కోసం టీయూడబ్ల్యూజే కృషి చేస్తుందని తెలిపారు. జర్నలిస్టులకు ఇంటి స్థలం, ఇంటి నిర్మాణం, హెల్త్ కార్డులు, అక్రిడిటేషన్ కార్డులను అందిస్తామని ఇందుకోసం యూనియన్ నిరంతరం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు రేపాల సతీష్ గౌరవ సలహాదారు కందగట్ల శ్రీధర్ హెచ్ఎంటీవీ స్టాఫ్ రిపోర్టర్ పరమేష్, శ్రీనివాసరెడ్డి కోశాధికారి రాములు రవీంద్ర చారి మోహన్ బిక్షం తదితరులు పాల్గొన్నారు.

## పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు తగ్గించాలి

గుండాల, మే 27 (విజన్ ఆంధ్ర):



కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు మద్దెపురం రాజు డిమాండ్ చేశారు. బుధవారం గుండాలలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇంధన ధరల పెంపుతో రైతులు, పేదలు, మధ్యతరగతి ప్రజలపై తీవ్ర భారం పడుతోందన్నారు. వ్యవసాయ పనులు, రవాణా ఖర్చులు, నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి ప్రజల జీవనం కష్టతరమవుతోందని తెలిపారు. అంతర్జాతీయ ముడి చమురు ధరల పేరుతో ఆయిల్ కంపెనీలు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయని విమర్శించారు. వెంటనే పెట్రోల్, డీజిల్, సీఎన్‌జీ ధరల పెంపును వెనక్కి తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.ఈ సమావేశంలో పార్టీ నాయకులు ఖలీల్, బాలయ్య, యాదయ్య, సోమనర్సయ్య పాల్గొన్నారు.

## అకాల వర్షానికి దెబ్బతిన్న పంటలకు తగిన నష్టపరిహారం అందించాలి

చిట్యాల మే 27(విజన్ ఆంధ్ర):



ఈదురు గాలులు, వడగండ్ల వర్షాలకు దెబ్బతిన్న నిమ్మ, మామిడి తోటల రైతులకు తగిన నష్టపరిహారం ఇవ్వాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు అరూరి శ్రీను లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.చిట్యాల మండలంలోని వనిపాకల, వట్టిమర్తి,తదితర గ్రామాల్లో మంగళవారం రాత్రి కురిసిన వడగండ్ల వర్షాలకు, ఈదురు గాలు లకు దెబ్బతిని,నేలకూలిన నిమ్మ, మామిడి తోటల తోపాటు కోళ్ళ ఫారం లను, ఇండ్లను వారు పరిశీలించి మాట్లాడారు.వనిపాకల, వట్టిమర్తి,గ్రామ శివారులోని బొక్క పురుషోత్తం రెడ్డి కి చెందిన నాలుగు ఎకరాల నిమ్మ తోట ( 300 చెట్లు), ఒక ఎకరం విస్తీర్ణంలో ఉన్న మామిడి తోట (60 చెట్లు) పూర్తిగా నేల కూలి తీవ్ర నష్టం వాటిల్లిందని అన్నారు.సిరసనగండ్ల ఎల్లప్ప మూడు ఎకరాల నిమ్మ తోట దెబ్బ తిన్నదని చెప్పారు.తోటలు దెబ్బ తిన్న రైతులకు సంబంధిత అధికారులతో నష్టం అంచనా వేసి, చెట్టుకు ఇరువై ఐదు వేల రూపాయల చొప్పున నష్టపరిహారం ఇచ్చి రైతులను ఆదుకోవాలని కోరారు.కోళ్ళపారం పూర్తి గా దెబ్బ తిన్న రైతులకు పది లక్షల పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కౌలు రైతుల పరిస్థితి దయనీయం గా ఉందని అన్నారు.వీటితోపాటు అనేక ఇండ్ల రేకులు కొట్టుకు పోయి దిక్కు తోచని పరిస్థితిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం, రైతు సంఘం జిల్లా, మండల నాయకులు ఐతరాజు నర్సింహా, బొబ్బిలి సుధాకర్ రెడ్డి,పాలమాకుల అర్జున్, రమేష్ పాల్గొన్నారు.

## పటిష్టంగా వాహనాల తనిఖీలు

**నేరేడుచర్ల, మే 27 విజన్ ఆంధ్ర:**



ప్రజలకు మెరుగైన సేవలు అందించడం లక్ష్యంగా భద్రత కల్పించడం లక్ష్యంగా, బక్రీద్ పండుగ సందర్భంగా గోవులు, పశువుల అక్రమ రవాణా నిరోధం లో భాగంగా ఎస్పి నరసింహ ఐపిఎస్ ఆదేశాల మేరకు బుధ వారం నేరేడుచర్ల పోలీస్ స్టేషన్ పరిధి. చిల్లపల్లి బ్రిడ్జ్ వద్ద పోలీసు కట్టడి ముట్టడి, నాకాబంది కార్యక్రమం నిర్వహించామని ఎస్ఐ తెలిపారు. ప్రజల కు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ పోలీసు సేవలు అందిస్తున్నా మని తెలిపారు. అక్రమ రవాణా అసాంఘిక కార్యకలాపాలు అనుమానిత వ్యక్తుల కదలికల నిర్మూలన లక్ష్యంగా కట్టడి ముట్టడి కార్యక్రమం నిర్వహించి ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీలు చేశామని అన్నారు.ఈ తనిఖీల్లో భాగంగ ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేశాం, పశువులు, గోవుల అక్రమ రవాణా పై నిఘా ఉంచాం, పేలుడు సామాగ్రి, మారణా యుధాలు తరలింపు ఏమైనా జరుగుతుందా అని పరిశీలించడం జరిగినది. గంజాయి లాంటివి ఏమైనా తరలిస్తున్నారా అనేది పరిశీలిండం జరిగినది. గంజాయి రవాణా చేసిన వ్యక్తులు మళ్లీ సంచరిస్తున్నారా అనేది నిఘా పెట్టాం. గూడ్స్ వాహనాల్లో ప్రయాణికులను ఎక్కించవద్దు అని సుచించారు.

## పోలీసుల నాకాబంది తనిఖీలు

**తుంగతుర్తి, మే 27 (విజన్ ఆంధ్ర):**



బక్రీద్ పండుగ సందర్భంగా అక్రమ రవాణా, అసాంఘిక కార్యకలాపాల నివారణ లక్ష్యంగా తుంగతుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలోని పసునూరి గ్రామ శివారులో బుధవారం కట్టడి ముట్టడి, నాకాబంది కార్యక్రమం నిర్వహించి నట్లు ఎస్సై క్రాంతి కుమార్ తెలిపారు.ఎస్పీ నరసింహ ఐపీఎస్ ఆదేశాల మేరకు చేపట్టిన ఈ ప్రత్యేక తనిఖీల్లో ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలిం చినట్లు చెప్పారు. గోవులు, పశువుల అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా ఉంచడంతో పాటు పేలుడు పదార్థాలు, మారణాయుధాలు, గంజాయి వంటి మత్తు పదార్థాల తరలింపును గుర్తించేందుకు తనిఖీలు చేపట్టినట్లు పేర్కొన్నారు.అనుమానిత వ్యక్తుల కదలికలపై కూడా నిఘా కొనసాగిస్తున్నా మని, గతంలో గంజాయి రవాణాలో పాల్గొన్న వ్యక్తుల సంచారంపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలిపారు. గూడ్స్ వాహనాల్లో ప్రయాణికులను ఎక్కించ వద్దని వాహనదారులకు సూచించారు. ప్రజలకు భద్రత, భరోసా కల్పిం చడమే పోలీసుల ముఖ్య ఉద్దేశ్యమని ఎస్సై క్రాంతి కుమార్ పేర్కొన్నారు.

## ప్రతి మహిళకు ఇందిరా మహిళా శక్తి చీర

**సూర్యాపేట మే 27:(విజన్ ఆంధ్ర)**



ప్రతి మహిళకు ఇందిరా మహిళా శక్తి చీర అందుతుందని మున్సిపల్ చైర్మన్ మొరిశెట్టి నివేదిత అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని 31 వ వార్డులో కౌన్సిలర్ కొండపల్లి దిలీప్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఇందిరమ్మ చీరల పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని తెలిపారు. మహిళల ముఖాల్లో ఆనందం చూడాలనే లక్ష్యంతో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు.అర్హతలు ఉన్న ప్రతి మహిళకు చీర అందేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.మహిళల ఆత్మగౌరవాన్ని పెంపొందించే దిశగా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని తెలిపారు.కార్యక్రమంలో జ్యోతుల శ్రీనివాస్, ఓంకార్,భార్గవ్, వెంకట్రావు, భిక్షం నాయక్, తాడూరి లింగయ్య,శంకర్, సుధాకర్ రెడ్డి, వార్డ్ ఆఫీసర్ శ్రీనాథ్, ఆర్పి కవిత తదితరులు పాల్గొన్నారు.

## పటిష్టంగా వాహనాల తనిఖీలు

**పాలకవీడు మే27 (విజన్ ఆంధ్ర)**



ప్రజలకు మెరుగైన సేవలు అందించడం లక్ష్యంగా భద్రత కల్పించడం లక్ష్యంగా, బక్రీద్ పండుగ సందర్భంగా గోవులు, పశువుల అక్రమ రవాణా నిరోధం లో భాగంగా బుధవారం పాలకవీడు పోలీస్ స్టేషన్ పరిధి లోని జానపహాడ్ బ్రిడ్జ్ వద్ద పోలీసు కట్టడి ముట్టడి, నాకా బంది కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఎస్ఐ ఆర్. కోటేష్, తెలిపారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ పోలీసు సేవలు అందిస్తున్నామని తెలిపారు. అక్రమ రవాణా అసాంఘిక కార్యకలాపాలు అనుమానిత వ్యక్తుల కదలికల నిర్మూలన లక్ష్యంగా జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్ ఆదేశాల మేరకు కట్టడి ముట్టడి కార్యక్రమం నిర్వహించి ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీలు చేశామని అన్నారు.ఈ తనిఖీల్లో భాగంగ ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేశాం, పశువులు, గోవుల అక్రమ రవాణా పై నిఘా ఉంచాం, పేలుడు సామాగ్రి, మారణాయుధాలు తరలింపు ఏమైనా జరుగుతుందా అని పరిశీలించడం జరిగినది. గంజాయి లాంటివి ఏమైనా తరలిస్తున్నారా అనేది పరిశీలిండం జరిగినది. గంజాయి రవాణా చేసిన వ్యక్తులు మళ్లీ సంచరిస్తున్నారా అనేది నిఘా పెట్టాం. గూడ్స్ వాహనాల్లో ప్రయాణికులను ఎక్కించవద్దు అని సుచించాం అన్నారు.

## వడదెబ్బతో మహిళ మృతి



**గుండాల, మే 27(విజన్ ఆంధ్ర):** గుండాల మండలం మరిపడిగా గ్రామానికి చెందిన గడ్డం పద్మ (51) తీవ్ర ఎండల ప్రభావంతో వడదెబ్బకు గురై మృతి చెందారు. ఎండ తీవ్రత వల్ల అస్వ స్థతకు గురైన ఆమె మధ్యాహ్నం నిద్రలోనే ప్రాణాలు విడిచినట్లు కు టుంబ సభ్యులు తెలిపారు. విషయం తెలుసుకున్న స్థానిక నాయకులు కుటుంబాన్ని పరామర్శించి సాను భూతి తెలిపారు. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబానికి ప్రభుత్వం తక్షణ సహాయం అందించాలని డిమాండ్ చేశారు.

## డ్రైనేజీ సమస్య పరిష్కరించాలి

**బీబీనగర్, మే 27 (విజన్ ఆంధ్ర)**



బీబీనగర్ పట్టణ కేంద్రంలో గాయత్రి నగర్ కాలిని పక్కన ఉన్న శేష సాయి కాలనీలో నిలిచిపోయిన డ్రైనేజ్ వాటర్ ను సమస్యను పరిష్కరించాలని స్థానిక సర్పంచ్ పంజాల శ్రీనివాస్ కి మరియు గ్రామపంచాయతీ కార్యదర్శి జాకీర్ కి బుధవారం రోజున సిపిఎం పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బండారు శ్రావణ్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ బీబీనగర్ పట్టణ కేంద్రంలో ఉన్న శేష సాయి కాలనీ వెంచర్లో గత రెండు సంవత్సరాల క్రితం ప్లాట్లు కొనుగోలు చేసుకుని కాలనీవాసులు ఇల్లు నిర్మాణం చేసుకొని కుటుంబాలతో ఉంటున్నారు.కాలనీలోని రోజువారీగా వచ్చే డ్రైనేజీ వాటర్ ఒకే చోటకు రావడంతో,వాటర్ నిలిచిపోయి మురుగు వాసన రావడంతో పందులు కుక్కలు,డ్రైనేజీ వాటర్ లో చనిపోవడంతో దుర్వాసనతో దోమలతో కాలనీలో ఉన్న వారు అనారోగ్యాలకు గురవుతున్నారు.కాలనీలోని నిలిచిపోయిన డ్రైనేజీ వాటర్ ను పక్కన ఉన్న గాయత్రి నగర్ కాలనీలోని డ్రైనేజీ వాటర్ ను కలపాలనీ,ఇట్టి విషయాన్ని పై అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని,డ్రైనేజ్ సమస్యను పరిష్కరించాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అధికారుల దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది.అదేవిధంగా కాలనీలో ఉంటున్న ఇండ్లకు ఇంటి నెంబరు పరిమిషన్ ఇవ్వాలని అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి ఓవల్దాస్ సతీష్ నాయకులు బండారు శ్రీరాములు,గాడి శ్రీనివాస్,పబ్బతి యాదగిరి,కోట సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## డబ్బులు ఎక్కువ..ఇసుక తక్కువ..

**సూర్యాపేట, మే 27 (విజన్ ఆంధ్ర)**



సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఇండ్ల నిర్మాణాలు చేసుకునేందుకు ఇసుకను ఆన్లైన్లో బుక్ చేస్తే ఆన్ లైన్ లో చూపించిన వెయిట్ రావడం లేదని దీంతో తాము తీవ్రంగా నష్టపోతున్నామని సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన ప్రముఖ బిల్డర్ ఫారూఖ్ ఆందోళన వ్యక్తం చేశారు. తాము ఆన్లైన్లో బుక్ చేసుకునే సమయంలో ఐదు టన్నుల ఇసుకకు 4319 రూపాయలు చెల్లించామని కానీ మాకు మూడున్నర నుంచి నాలుగు టన్నులు మాత్రమే ఇసుక రావడంతో సుమారు టన్నుపైన ఇసుక నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. తాము చెల్లించిన డబ్బులకు సరిపడా ఇసుక రాకపోవడంతో ట్రిప్పుకు వెయ్యి రూపాయల చొప్పున తాము 500 ట్రిపుల వరకు ఇప్పటి వరకు బుక్ చేసుకొని దిగుమతి చేసుకన్నామని సుమారు 5 లక్షల రూపాయలు నష్టపోయామని అన్నారం ఆన్లైన్లో చూపించిన ధరను మేము చెల్లిస్తున్నప్పుడు మాకు రావాల్సిన వెయిట్ ఇసుక ఎందుకు రావడం లేదని ప్రశ్నించారు. బుధవారం తమ వద్దకు మూడు ట్రాక్టర్లు రాగా వెయిట్ వేయిస్తే మూడు ట్రాక్టర్లలో కూడా టన్నుకు పైగా ఇసుక తక్కువగా ఉందన్నారు. ఇసుక తక్కువ వస్తుందని నిరూపించేందుకు వే బ్రిడ్జ్ కాంటాలు కూడా వేయించి పరిశీలించామన్నారు. ఇది కాకుండా ఇసుక తీసుకువచ్చిన డ్రైవర్లు 200 రూపాయల బత్తా డిమాండ్ చేస్తున్నారని బత్తా ఇవ్వకుంటే బెదిరింపులకు పాల్పడుతున్నారని అన్నారు. తాము ఆన్లైన్లో చూపిన డబ్బులు చెల్లిస్తున్నప్పుడు డ్రైవర్లకు బత్తా ఎందుకు ఇవ్వాలని అన్నారు. ఈ విషయమై ఉన్నతాధికారులు స్పందించి ఇసుక ఎందుకు తక్కువ వస్తుందో తగిన విచారణ చేసి మాకు న్యాయం చేయాల్సిందిగా డిమాండ్ చేశారు. ఈ విషయమై తాము కోర్టుకు వెళ్లడంతో పాటు కలెక్టర్కు ఫిర్యాదు చేస్తామన్నారు. వారి వెంట తాఫీ పనివార్ల సంఘం అధ్యక్షులు వల్దాస్ శ్రీను,సాజిద్ ఖాన్,ఇతర బిల్డర్లు మేస్త్రీలు ఉన్నారు.

## వడగండ్ల వానతో అన్నదాతకు తీవ్ర నష్టం

**చిట్యాల మే 27 ( విజన్ ఆంధ్ర)**



చిట్యాల మండలం, వణిపాకల గ్రామంలో మంగళవారం రాత్రి కురిసిన అకాల వడగండ్ల వాన అన్నదాతలను నిండా ముంచింది. గాలివాన తీవ్రత కు జక్కిడి ప్రభాకర్ రెడ్డికి చెందిన వ్యవసాయ క్షేత్రంలో ఉన్న మామిడి తోట తీవ్రంగా దెబ్బతింది. తోటలోని భారీ మామిడి చెట్లు వేళ్లతో సహా నేలకొరగడంతో పాటు, చెట్లపై ఉన్న మామిడికాయలు అధిక మొత్తం లో రాలిపోయి నేలపాలయ్యాయి. మార్కెట్కు వచ్చే సమయానికి పంట చేతికి అందకుండా పోవడంతో రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ వడగండ్ల వాన ధాటికి పంట నష్టంతో పాటు రైతు పెంచుతున్న కోళ్లు కూడా మృత్యు వాత పడ్డాయి. ప్రకృతి వైపరీత్యంతో నిలువునా మునిగిన తమను ప్రభుత్వం ఆదుకోవాలని, వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయి లో నష్టాన్ని అంచనా వేసి పరిహారం అందించాలని రైతు ప్రభాకర్ రెడ్డి కోరుతున్నారు

## మండల ప్రజలకు బక్రీద్ శుభాకాంక్షలు

**పెన్ పహాడ్, మే 27( విజన్ ఆంధ్ర ):**



త్యాగానికి,సత్ప్రవర్తనకు ప్రతీక గా నిలిచే బక్రీద్ పండుగను పురస్కరించుకొని పెన్ పహాడ్ మండల ముస్లిం సోదరులకు, మండల ప్రజలందరికీ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తూముల సురేష్ రావు, మండల మైనార్టీ నాయకులు షేక్ సైదులు సంయుక్తంగా ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం, కరుణ, త్యాగనిరతిని పెంపొందించే గొప్ప పండుగ బక్రీద్ అని కొనియాడారు. అల్లాహ్ అనుగ్రహంతో మండల ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని వారు ఆకాంక్షించారు

## మహిళా సంఘాల బలోపేతంపై గరిడేపల్లిలో సమావేశం

**గరిడేపల్లి, మే 27 విజన్ ఆంధ్ర:**

గరిడేపల్లి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా బుధవారం 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన యాక్షన్ ప్రణాళికలపై మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు వీర కుమారి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ మహిళా సంఘాల ద్వారా ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. డీపీఎం బెనర్జీ మాట్లాడుతూ వివిధ గ్రామ పంచాయతీల పరిధిలో సంఘాలకు వెలుపల ఉన్న మహిళలను గుర్తించి స్వయం సహాయక సంఘాల్లో చేర్చే కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. అలాగే 15 నుంచి 18 సంవత్సరాల మధ్య వయస్సు గల బాలికలతో ప్రత్యేక సంఘాలను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. వృద్ధులు, వికలాంగులను గుర్తించి వారిని కూడా సంఘాల్లో చేర్చి ఆర్థికంగా బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో బ్యాంక్ లింకేజీ, శ్రీనిధి రుణాలకు అర్హత కలిగిన సంఘాలను గుర్తించి రుణాలు మంజూరు చేయనున్నట్లు పేర్కొన్నారు. మహిళలు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లిస్తూ ఆర్థిక క్రమశిక్షణ పాటించాలని సూచించారు. మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తూ బ్యాంకులు, శ్రీనిధి ద్వారా రుణ సదుపాయాలు కల్పించి స్వయం ఉపాధి అవకాశాలు పెంచేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో ఏపీఎం అజయ్ నాయక్, సీసీలు సైదులు, సుజాత, మండల సమాఖ్య కోశాధికారి రజియా, కార్యదర్శి గంగమ్మ, ఐసీడీఎస్ సూపర్వైజర్లు రేవతి, ధరణి, మండల సమాఖ్య అకౌంటెంట్ దుర్గ, కంప్యూటర్ ఆపరేటర్ కవితతో పాటు 45 సంఘాల అధ్యక్షురాళ్లు, వివోఏలు పాల్గొన్నారు.

## ముస్లిం సోదర సోదరీమణులకు బక్రీద్ శుభాకాంక్షలు: మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

**ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో, మే 27 (విజన్ ఆంధ్ర)**



బక్రీద్(ఈద్-ఉల్-అజ్హా)పండుగ సందర్భంగా రాష్ట్ర రోడ్లు, భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలంగాణ రాష్ట్రంలోని ముస్లిం సోదర సోదరీమణులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ప్రవక్త ఇబ్రహీం అలైహిస్సలాం త్యాగం, విశ్వాసం,మానవతా విలువలను స్మరించుకుంటూ జరుపుకునే బక్రీద్ పండుగ సమాజానికి ఐక్యత,సహనం, పరస్పర ప్రేమాభిమానాల సందేశాన్ని అందిస్తుందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. ఈ పవిత్ర పండుగ ప్రతి కుటుంబంలో ఆనందం, శాంతి,సౌభాగ్యాలను నింపాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రజలంతా సుఖ సంతోషాలతో,ఆరోగ్యంగా ఉండాలని ప్రార్థిస్తున్నట్లు మంత్రి తెలిపారు. తెలంగాణలో అన్ని వర్గాల ప్రజలు సోదరభావంతో కలిసి జీవించడం రాష్ట్ర ప్రత్యేకత అని,ఆ స్ఫూర్తి మరింత బలపడాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆకాంక్షించారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి పేదలపాలిట వరం

**సంస్థాన్ నారాయణపురం,మే 27 విజన్ ఆంధ్ర:**



సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు మంజూరు చేశారు. ఈ చెక్కులు సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి చేతుల మీదుగా లబ్దిదారులకు పంపిణీ చేయడం జరిగింది. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని సర్పంచ్ ఈ సందర్భంగా అన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల లబ్ధిదారులు జనగాం వెంకటేష్ 39000, దాచేపల్లి కవిత 57000,సోమన బోయిన మంగమ్మ 24000, నీళ్ల లత 16500, వనమోని శివకుమార్ 32000, ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మందుగుల బాలకృష్ణ, సూరపల్లి వెంకటేష్,బల్గూరి శివ, పట్నం బాలకృష్ణ, కట్ల వనజ భాస్కరాచారి, మహమ్మద్ హలీమా యూసుఫ్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలువేరు అంజయ్య, రాచకొండ రమేష్, బద్దుల మురళి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## భూసేకరణ పై రైతుల నిరసన

**చిట్యాల, మే 27 (విజన్ ఆంధ్ర ):**



నల్లగొండ జిల్లా చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలోని 418 సర్వే నంబర్ రైతులు తమ భూములకు న్యాయమైన పరిహారం కోరుతూ బుధవారం నల్లగొండ ఆర్డీవో కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టారు. ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు కోసం ప్రభుత్వం తమ భూములను సేకరిస్తుండగా,ప్రస్తుతం మార్కెట్లో ఉన్న ధరలకు భిన్నంగా చాలా తక్కువ ధరను నిర్ణయించడంపై వారు తీవ్ర అసహనం వ్యక్తం చేసి అనంతరం ఆర్డీవో కార్యాలయంలో వినతిపత్రం అందజేసి రైతులు మాట్లాడుతూ ప్రస్తుతం భూముల ధరలు ఎకరం కోట్లలో ఉన్నప్పటికీ, అధికారులు మాత్రం అన్యాయంగా ధరలను ఖరారు చేస్తున్నారని ఆరోపించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎకరాకు రూ. 21 లక్షల వరకు ధర నిర్ణయించారని,కానీ ఇప్పుడు అధికారులు మాత్రం కేవలం 7 లక్షలే చెల్లిస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందని వారు వాపోయారు. అతి తక్కువ ధరకు తమ భూములను ఇచ్చే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఆర్డీవో సమస్యపై స్పందించి శుక్రవారం టీఎస్ఐపాస్ అధికారులతో రైతుల సమక్షంలో చర్చలు జరుపుతామని చరవాణి ద్వారా హామీ ఇచ్చారు. తమకు మార్కెట్ ధర ప్రకారం న్యాయమైన పరిహారం అందిస్తేనే భూములు ఇస్తామని,లేనిపక్షంలో ఇండస్ట్రియల్ పార్క్ కోసం భూమిని ఇచ్చేది లేదని రైతులు తేల్చి చెప్పారు. ఈ నిరసన కార్యక్రమంలో భూమిని కోల్పోతున్న రైతులు స్థానిక రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

## జీవో నెంబర్ 7 ను రద్దు చేయాలి

### బీసీ హక్కుల సాధన సమితి ధనుంజయ నాయుడు

**నడిగూడెం, మే 27 (విజన్ ఆంధ్ర):**



రాష్ట్రంలో ఫీజు రియంబర్స్మెంట్ అమలుపై ప్రభుత్వం స్పష్టత ఇచ్చి జీవో నెంబర్ 7 ను వెంటనే రద్దుచేసి పాత పద్ధతిలోనే పథకాన్ని కొన సాగించాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం ఆయన సూర్యాపేట జిల్లా నడిగూడెం మండలం రత్నవరం గ్రామంలో ఆయన మాట్లాడుతూ ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వం కామారెడ్డి బీసీ డిక్లేరేషన్ లో బీసీలకు ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి అమలు చేయకపోవడంతో బీసీ వ్యతిరేక పార్టీగా ముద్ర వేసుకుంటున్నదని, ఇప్పుడు ఈ జీవో నెంబర్ 7ను రద్దు చేయకపోతే రాష్ట్రంలోని బీసీ సంఘాలన్నీ ఐక్యమై బీసీ విద్యార్థుల భవిష్యత్తు కోసం ఉద్యమ బాట పట్టక తప్పదని, ఇప్పటికే అనేక సందర్భాల్లో బీసీ విద్యార్థులకు ఫీజు నిధులను విడుదల చేసి పేద మధ్యతరగతి వర్గాల విద్యార్థులను విద్యకు దూరం చేయవద్దని బీసీ హక్కుల సాధనసమితి ఆధ్వర్యంలో విజ్ఞప్తి చేశామని అయినా ప్రభుత్వం పెడ చెవిన పెట్టడం శోచనీయమని అన్నారు. ఫీజు రియంబర్స్మెంట్ నిధులు విడుదల కాక కాలేజీ యాజమాన్యాల వారు విద్యార్థులను నానా తిప్పలు పెడుతున్నారని, వారి మెమో లను టీసీలను ఇవ్వకుండా తమ దగ్గరే అట్టిపెట్టుకుంటున్నారని,వారు కాలేజీలు నడిపించ లేక మూసి వేసుకుంటున్నారని, ఇది అత్యంత ప్రమాదకరమైన విషయాన్ని రాష్ట్రం ముఖ్యమంత్రి గ్రహించాలని, హైడ్రా వంటి పథకాలకు లక్షల కోట్లు ఖర్చు చేస్తున్న ప్రభుత్వానికి విద్యార్థుల ఫీజు రియంబర్స్ మెంట్ నిధులు ఒక లెక్కలోనిది కాదని, ముఖ్యంగా కాంగ్రెస్ ప్రభుత్వంలోని బీసీ ఎమ్మెల్యేలు మంత్రులు ముఖ్యమంత్రిపై ఒత్తిడి తెచ్చి తక్షణమే జీవో నెంబర్ 7 ను రద్దుచేసి పాత పద్ధతిలోనే ఫీజు రియంబర్స్మెంట్ పథకాన్ని కొనసాగించాలని లేనియెడల తగుమూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. ఆయన వెంట బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ ఇనుగుర్తి వెంకట రమణాచారి, జిల్లా సహాయ కార్యదర్శి నిగిదాల వీరయ్య, మహిళా విభాగం కోదాడ నియోజకవర్గ అధ్యక్షురాలు మండవ నాగమణి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## మైనర్లను ట్రాప్ చేస్తే 'పోక్సో' జైలుకే!

**పెన్పహాడ్, మే 27 ( విజన్ ఆంధ్ర):**



మైనర్ బాలికలను ప్రేమ పేరుతో ట్రాప్ చేసినా, బాల్య వివాహాలు జరిపించినా చట్టరీత్యా అత్యంత కఠినమైన చర్యలు ఉంటాయని అధికారులు తీవ్రంగా హెచ్చరించారు. పెన్పహాడ్ మండల సమైక్య కార్యాలయంలో డిసిపియు, ఎయిడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో వీఓలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎయిడ్ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ ఒగ్గు సోమన్న, సోషల్ వర్కర్ శ్రీలక్ష్మి మాట్లాడుతూ.. మైనర్ల జీవితాలతో ఆడుకుంటే పోక్సో చట్టం కింద జీవిత ఖైదు తప్పదన్నారు. పెళ్లికి సహకరించే తల్లిదండ్రులు, పురోహితులను కూడా ముద్దాయిలుగా చేర్చి జైలుకు పంపుతామన్నారు. బాల్య వివాహాల సమాచారాన్ని చైల్డ్ లైన్ 1098 కి తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం దాసరి అంజయ్య, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ఉట్కూరు మంజుల, ఐసిడిఎస్ సూపర్వైజర్ స్వప్న, చైల్డ్ లైన్ కేస్ వర్కర్ డి. కిరణ్, సీసీలు వెంకన్న, పద్మావతి, అకౌంటెంట్ స్వరూప మరియు వీఓఏలు పాల్గొన్నారు.

## ఖరీఫ్ సాగులో 8 రకాల వరి ధాన్యాలను మాత్రమే సాగు చేయాలి

**మిర్యాలగూడ,మే 27, ( విజన్ ఆంధ్ర ):**



మిర్యాలగూడపట్టణంలోని విత్తనాలదుకాణాలను బుధవారంమిర్యాలగూడ వ్యవసాయ శాఖ ఇంచార్జి అసిస్టెంట్ డైరెక్టర్ ఎంబుష్యేంద్రమణి తనిఖీ చేశారు. పట్టణంలోని తెలంగాణ సీడ్స్ తదితర షాపుల్లో పరిశీలించిన అనంతరం ఆమె మాట్లాడుతూ వానాకాలం ( ఖరీఫ్ ) సాగు ప్రమోషన్ లో 8 వరి రకాలను మాత్రమే సాగు చేయాలని కోరారు. వాటిలో 1)140 రోజుల నుండి 150 రోజులకు కోతకు వచ్చే బిపిటీ 6204 సాంబమసూరి రకం, 2)120 నుండి 125 రోజులకు వచ్చే తెలంగాణ సోనా (ఆర్ఎన్ఆర్-15048), 3)120 నుండి 125రోజులలో వచ్చే కెఎన్ఎం 1638, 4) 130 నుండి 135 రోజులకు వచ్చే జైశ్రీరాం, 5) 135 నుండి 140 రోజులకొచ్చే హెచ్ఎంటీ, సోనా, 6) 125నుండి 136 రోజులకు వచ్చే డబ్ల్యూజిఎల్ 962, 7) 140 నుండి 145 డబ్ల్యూజిఎల్ 44(సిద్ది), 8) 120 నుండి 125 రోజులకు వచ్చే జెజిఎల్ 1798 రకాలు సాగు చేసుకోవాలన్నారు . సన్న ధాన్యం పండించి లాభం పొందాలన్నారు.

## ఇందిరమ్మ చీరల పంపిణీ

**సూర్యాపేట, మే 27:(విజన్ ఆంధ్ర):**



మహిళల ఆత్మగౌరవాన్ని పెంపొందించేందుకే ఇందిరమ్మ చీరల పంపిణి అని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తం రెడ్డి, మునిసిపల్ చైర్ పర్సన్ అన్నారు. బుధవారం సూర్యాపేట పట్టణంలోని 19వ వార్డు భగత్ సింగ్ నగర్ లో స్థానిక కౌన్సిలర్ పిడమర్తి కీర్తి లవన్ ఆధ్వర్యంలో వారు ముఖ్య అతిధిగా విచ్చేసి ఇందిరమ్మ మహిళ శక్తి చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వార్డులో తెల్ల రేషన్ కార్డు కలిగినటు వంటి మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. ప్రతి ఒక్క మహిళకు ఇందిరమ్మ చీర అందే విధంగా పంపిణీ చేస్తామని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పోతు భాస్కర్,పట్టణ అధ్యక్షులు అంజాద్ అలీ,కౌన్సిలర్ కొండపల్లి దిలీప్ రెడ్డి,ఎలిమినేటి అభినయ్,నిమ్మల వెంకన్న, శ్రీకాంత్,గౌస్,భాగ్యరాజ్,మద్దెబోయిన శ్రీనివాస్ పాల్గొన్నారు.

## సైకిల్ శిక్షణను కిశోర బాలికలు సద్వినియోగం చేసుకోవాలి

నడిగూడెం, మే 27 ( విజన్ ఆంధ్ర ):



తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కిషోర బాలికలకు నేర్పించే సైకిల్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్ కోరారు.బుధవారం నడిగూడెం మండల కేంద్రంలోని కొల్లు పాపయ్య చౌదరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కిశోర బాలికలకు సైకిల్ నేర్పించే శిక్షణ కార్యక్రమంను ఎంపీడీవో మల్సూర్ నాయక్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా వారం రోజుల పాటు నిర్వహించే మహిళ వారోత్సవాలను పురస్కరించుకొని 15 సంవత్సరాల వయస్సు నుండి 18 సంవత్సరాల వయస్సు వరకు గల కిషోర బాలికలకు సైకిల్ నేర్పించే శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.మండలానికి మంజూరైన 5 సైకిళ్లతో మండలంలోని కిశోర బాలికలు వేసవి శిక్షణ శిబిరంలో సైకిల్ నేర్చుకునేందుకు ఇచ్చే శిక్షణను మండల వ్యాప్తంగా కిషోర్ బాలికలు ఉపయోగించుకోవాలన్నారు.ఈ కార్య క్ర మం లో ఉప సర్పంచ్ ఎలుగూరి నాగరాజు,ఏపీఎం దుర్గాప్రసాద్,వార్డు సభ్యులు గుండు మహేందర్ ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండు శ్రీనివాస్,పందిరి వెంకటరెడ్డి,కాసాని శివ కృష్ణ , ఏలుగూరి ఉపేందర్, అకౌంటెంట్ జ్యోతి,సి సి శ్రీనివాస్, మహిళా సమాఖ్య కోశాధికారి రేఖా లత,వివోలు లావణ్య, ఉమారాణి,విబికేలు లాల్ మహమ్మద్, శ్రీనివాస్, వెంకన్న, మహిళా సంఘ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## పోలీసుల 'కట్టడి ముట్టడి వాహనాల విస్తృత తనిఖీలు

గరిడేపల్లి, మే 27 విజన్ ఆంధ్ర:



ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా, జిల్లా ఎస్పీ నరసింహ ఆదేశాల మేరకు హుజూర్ నగర్ సర్కిల్ పరిధిలో పోలీసులు 'కట్టడి-ముట్టడి' (నాకాబందీ) కార్యక్రమాన్ని గురువారం ముమ్మరంగా నిర్వహించారు. సర్కిల్ పరిధిలోని ఐదు పోలీస్ స్టేషన్ల వ్యాప్తంగా ఈ తనిఖీలు చేపట్టారు. ఇందులో భాగంగా గరిడేపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని పొనుగోడు అడ్డరోడ్డు వద్ద వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. హుజూర్ నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పర్యవేక్షణలో జరిగిన ఈ తనిఖీల్లో గరిడేపల్లి సబ్ ఇన్స్పెక్టర్, బి శ్రీకాంత్ గౌడ్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.రాబోయే బక్రీద్ పండుగను పురస్కరించుకుని గోవులు, ఇతర పశువుల అక్రమ రవాణాను అడ్డుకోవడమే లక్ష్యంగా ఈ ప్రత్యేక తనిఖీలు చేపట్టినట్లు సర్కిల్ ఇన్స్పెక్టర్ తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలు, అనుమానిత వ్యక్తుల కదలికలను అణచివేయడానికి ఈ 'కట్టడి-ముట్టడి' ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు పశువులు, గోవుల అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా పేలుడు పదార్థాలు, మారణాయుధాల రవాణాపై నిశిత పరిశీలన.గంజాయి, ఇతర మత్తుపదార్థాల రవాణాపై నిఘా.. పాత నేరస్థుల కదలికలపై నిరంతర నిఘా నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు కౌన్సెలింగ్ఈ తనిఖీల్లో భాగంగా వాహన చోదకులకు పోలీసులు పలు సూచనలు చేశారు. నిబంధనలకు విరుద్ధంగా ప్రయాణిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకున్నారు. ట్రిపుల్ రైడింగ్ ఒకే బైక్‌పై ముగ్గురు ప్రయాణించడం మైనర్ డ్రైవింగ్ వయసు నిండకుండా వాహనాలు నడపడం పై చర్యలు. హెల్మెట్, లైసెన్స్, సీట్ బెల్ట్ లేని వాహనదారులకు జరిమానాలతో పాటు కౌన్సెలింగ్. సరుకు రవాణా వాహనాల్లో ప్రయాణికులను ఎక్కించవద్దని హెచ్చరిక.పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ రక్షణ కల్పిస్తుందని, ప్రజలు కూడా చట్ట వ్యతిరేక కార్యకలాపాల నిర్మూలనకు పోలీసులకు సహకరించాలని సర్కిల్ ఇన్స్పెక్టర్ విజ్ఞప్తి చేశారు.

## ఉపాధి హామీ నిర్వహ లో నార్కట్ పల్లి భేష్

**- జిల్లా లో ద్వితీయ స్థానం దక్కించుకున్న నార్కట్ పల్లి**
**- ఉపాధి హామీ, గ్రామ పంచాయతీ సిబ్బందికి ప్రశంసలు వెల్లువ**
**- క్షేత్ర స్థాయి పరిశీలనలో పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ**

నార్కట్ పల్లి, మే 27 (విజన్ ఆంధ్ర):

ఉపాధి హామీ పనుల అమలు లక్ష్యము లో నార్కట్ పల్లి గ్రామానికి జిల్లా స్థాయిలో రెండవ స్థానం పొందినందున తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ దాన కిషోర్ ఉపాధి సిబ్బందిని అభినందించారు. బుధవారం నార్కట్‌పల్లి గ్రామ పంచాయతీ పరిధిలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఆయన జిల్లా కలెక్టర్ బి. చంద్ర శేఖర్ తో కలిసి క్షేత్ర స్థాయిలో ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా నార్కట్‌పల్లి గుట్ట వద్ద జరుగుతున్న కందకాల త్రవ్వకం పనులను సందర్శించి, పనుల పురోగతిపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం మహిళా సంఘాల సభ్యులతో ముఖాముఖి సమావేశమై, మహిళా సంఘాల ఆధ్వర్యంలో అమలవుతున్న పథకాల గురించి చర్చించి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఉపాధి హామీ పనుల అమలులో నార్కట్‌పల్లి గ్రామం 86% లక్ష్యాన్ని పూర్తి చేసి జిల్లాలో రెండవ స్థానంలో నిలవడం పట్ల స్పెషల్ చీఫ్ సెక్రటరీ గ్రామ పంచాయతీ సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. గ్రామ అభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో కృషి చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీసీఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి, డి ఆర్ డిఏ పి డి శేఖర్ రెడ్డి, ఎంపీడీఓ ఉమేష్,నార్కట్‌పల్లి మేజర్ గ్రామ సర్పంచ్ జేరిపోతుల భరత్ కుమార్, గ్రామ పంచాయతీ పాలకమండలి, మండలంలోని వివిధ శాఖల అధికారులు, గ్రామ స్థాయి సిబ్బంది, ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## పోష్ చట్టంపై ఐసీసీ సభ్యులకు శిక్ష: మహిళల భద్రతే లక్ష్యం

### టీఎన్జీవో భవన్‌లో ఒక రోజు శిక్షణ కార్యక్రమం మహిళా వారోత్సవాల్లో భాగంగా నిర్వహణ

ఉమ్మడి నల్లగొండ జిల్లా బ్యూరో, మే 27 (విజన్ ఆంధ్ర)




ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మహిళా వారోత్సవాలను పురస్కరించుకొని ఈరోజు టీఎన్జీవో భవన్‌లో పని చేసే చోట లైంగిక వేధింపుల నిరోధక చట్టం పై ప్రభుత్వ మరియు ప్రైవేట్ సంస్థల ఇంటర్నల్ కమిటి సభ్యులకు ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి డి ఎల్ ఎస్ ఏ నుండి భీమా అర్జున్ రెడ్డి హాజరై మాటా డారు. మహిళల కోసం ఎన్నో చట్టాలు ఉన్నాయని, వాటిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని తెలిపారు.అలాగే ఆపరేషన్ సింధూర్‌లో మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు.జిల్లా సంక్షేమ అధికారిణి కృష్ణవేణి మాట్లాడుతూ పోష్ యాక్ట్ పై మహిళలు,పురుషులు ఇద్దరికీ అవగాహన అవసరమని తెలిపారు.మహిళలు స్వేచ్ఛగా, భద్రతతో పని చేసుకునే వాతావరణం కల్పించడం ప్రతి సంస్థ బాధ్యత అని అన్నారు. ఐసీసీ సభ్యులు చట్టంపై పూర్తి అవగాహన కలిగి ఉండి మహిళలకు న్యాయం జరిగేలా పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సిడిపిఓలు, ఎల్సిసి సభ్యులు,మండల నోడల్ ఆఫీసర్లు,ప్రభుత్వ, ప్రైవేట్ ఐసీసీ సభ్యులు, అంజలి(హ్యూమన్ ట్రాఫికింగ్),సునీత,శ్రీదేవి,రిబ్కా, భాగ్యరాణి,నళిని,కల్పన తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ కు అన్ని రాజకీయ పక్షాలు సహకరించాలి:ఆర్డీఓ రమణారెడ్డి

మిర్యాలగూడ, మే 27, ( విజన్ ఆంధ్ర ):



ఓటర్ జాబితా విస్తృత సవరణ (ఎస్ఐఆర్) వచ్చే నెల జూన్ 15 నుండి అక్టోబర్ 10వరకు జరగనున్నదని రాజకీయ పార్టీలు సహకరించాలని మిర్యాలగూడ ఆర్డిఓ, ఓటర్ నమోదు అధికారి ఎస్. రమణారెడ్డి కోరారు. బుధవారం సాయంత్రం స్థానిక రెవిన్యూ డివిజన్ కాన్ఫరెన్స్ హాలులో జరిగిన రాజకీయ పార్టీల నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఓటర్ జాబితాలో దొర్లిన తప్పులు సరి చేసుకోవడానికి, నూతన ఓటర్ గా నమోదుకు జూన్ 25 నుండి జులై 26 వరకు ఫారం 8 తీసుకుంటారని, జులై 30న ముసాయిదా జాబితా ప్రదర్శిస్తారని, ఆగష్టు 31న అభ్యంతరాలు స్వీకరించి సెప్టెంబర్ 28న తుది జాబితా ప్రచురిస్తారని తెలిపారు. అదేవిదంగా బూత్ లెవెల్ ఏజెంట్ల నియామకానికి పేర్లు సమర్పించాలని పార్టీ నేతలను కోరారు. ఎస్ఐఆర్ కోసం జరుగుతున్న మ్యాపింగ్ కాని వారు 12 రకాల గుర్తింపు కార్డులలో ఏదో ఒకటి సమర్పించి ఓటర్ గా నమోదు కావాలని కోరారు. సమావేశంలో తహసీల్దార్ పి. శ్రీనివాస్, ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ రింగు ప్రవీణ్ కుమార్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు సజ్జల నాగిరెడ్డి, సిపిఎం పట్టణ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతంరెడ్డి, తెలంగాణ జనసమితి నియోజకవర్గం కన్వీనర్ క్రాంతికుమార్, ఎఐఎంఐఎం జిల్లా సహాయ కార్యదర్శి సయ్యద్ ఫారుక్, బిఎస్పీ నాయకులు ఎస్కె గాలిబ్ లు పాల్గొన్నారు.

## బిఎల్ఏ 2 కార్యకర్తలకు దిశానిర్దేశం

నడిగూడెం, మే 27 ( విజన్ ఆంధ్ర):



బిఎల్ ఎ 2 కార్యకర్తలకు డిశానిర్దేశం చేయడానికి మండల కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో బుధవారం రోజు సమావేశం జరిగింది. సమావేశానికి బిజెపి సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి వంగవీటి శ్రీనివాసరావు, బి ఎల్ ఏ-1 కోదాడ అసెంబ్లీ ఇన్చార్జి బొలిశెట్టి కృష్ణయ్య, ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో పార్టీ బలోపేతం, ప్రజలతో మరింత సమన్వయం పెంచుకోవడం వంటి అంశాలపై, బూతు స్థాయి కార్యచరణ, పార్టీ సిద్ధాంతాలను గ్రామస్థాయికి తీసుకెళ్లడంలో బి ఎల్ ఎ 2 కార్యకర్తల పాత్ర ఎంతో కీలకమైనదని నాయకులు పేర్కొన్నారు. ఈ సమావేశంలో బిజెపి మండల అధ్యక్షులు బండారు వీరబాబు యాదవ్, మండల ఉపాధ్యక్షులు మూల బిక్షం రెడ్డి, నూక పొంగు గురవయ్య, యువమోర్చా అధ్యక్షులు చినకేసి గోపాలకృష్ణ, కిసాన్ మోర్చా అధ్యక్షులు దుస్సా గోపి, మండల కార్యదర్శి మొగల్గాని వీరన్న గౌడ్, మండల సీనియర్ నాయకులు ముప్పా నరసింహారావు, బీరవెల్లి గోపాల్ రెడ్డి, బూత్ అధ్యక్షులు పోలంపల్లి శ్రీధర్, గుండుజు ఉపేందర్, మహిళా నాయకులు నూక పొంగు లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## సిరిపురంలో వడదెబ్బపై ప్రజలకు విస్తృత అవగాహన

నడిగూడెం, మే 27 ( విజన్ ఆంధ్ర ):

మండల పరిధిలోని సిరిపురం పల్లె దవాఖాన ఆధ్వర్యంలో బుధవారం వడదెబ్బ నివారణపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వేసవి తీవ్రత దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్య సిబ్బంది సూచించారు.బయటకు వెళ్లే సమయంలో తప్పనిసరిగా గొడుగు, టోపీ వినియోగించడంతో పాటు కాటన్ దుస్తులు ధరించాలని తెలిపారు.అలాగే తరచుగా మంచినీళ్లు, మజ్జిగ, నిమ్మరసం వంటి ద్రవ పదార్థాలు తీసుకోవాలని సూచించారు.వడదెబ్బ లక్షణాలు కనిపించిన వెంటనే సమీప ఆసుపత్రిని సంప్రదించాలని కోరుతూ ప్రజలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్ మాదవరపు విజయకుమారి, ఆశా వర్కర్లు గుంటి ధనలక్ష్మి, కొత్తపల్లి ఉమారాణి, కాంపాటి అరుణమ్మ పాల్గొన్నారు.



# మహిళా ఆర్థిక సాధికారతే ప్రభుత్వ లక్ష్యం: స్పెషల్ చీఫ్ సెక్రటరీ దాన కిషోర్

**ఉపాధి హామీ పనుల్లో నల్గొండ టాప్.. జిల్లా కలెక్టర్ కు అభినందన**
**డిసెంబర్ లోపు పంచాయతీ భవనాల నిర్మాణం పూర్తి చేయాలి**
**ఉపాధి హామీ పథకంలో జిల్లాకు జాతీయ అవార్డు రావడం గర్వకారణం: కలెక్టర్ చంద్రశేఖర్**



**చిట్యాల మే 27(విజన్ ఆంధ్ర):**
రాష్ట్రంలో మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత నిస్తోందని పంచాయతీరాజ్,గ్రామీణాభివృద్ధి శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ దాన కిషోర్ అన్నారు.బుధవారం చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామంలో పర్యటించిన ఆయన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు,జల శక్తి అభియాన్-జనసంచాయ్-జన్ భాగీదారి కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా కూలీలతో ముచ్చటించిన పని పరిస్థితులు, వేతనాల చెల్లింపులు,కల్పిస్తున్న వసతుల గురించి వివరాలు అడిగి తెలుసు కున్నారు.రోజుకు సగటున రూ 300 వరకు వేతనం అందుతోందని కూలీ లు వెల్లడించారు.కూలీల నమోదులో రాష్ట్రంలోనే నల్గొండ జిల్లాను అగ్రస్థా నంలో నిలిపినందుకు జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్‌ను ఆయన అభినందిం చారు.అనంతరం మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 16.20లక్షలమంది, న ల్గొండ జిల్లాలో 1.20 లక్షల మంది ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్నా రని తెలిపారు.మహిళా సంఘాలకు 5 లక్షల నుండి 10 లక్షల వరకు వడ్డీ లేని రుణాలు అందించేలా ముఖ్యమంత్రి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నా రని ఆయన పేర్కొన్నారు.రాష్ట్రవ్యాప్తంగా గ్రామ పంచాయతీ భవన నిర్మాణాలకు 870 కోట్లు మహిళల రవాణా సౌకర్యం కోసం ఆర్టీసీ బస్సుల నిర్వహణకు 1300 కోట్లు కేటాయించామని,డిసెంబర్ నాటికి భవన నిర్మా ణాలను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. చిన్న కాపర్తి చెరువు మట్టిని రైతుల పొలాల్లోకి తరలించడం ద్వారా భూసారాన్ని పెంచాలని ,గ్రా మాల్లో తాగునీటి సమస్యల పరిష్కారానికి పంచాయతీ నిధు లను సమర్థ వంతంగా వినియోగించాలని సూచించారు.పంచాయతీ కార్మికులకు ప్రతి నెలా 1వ తేదీనే వేతనాలు చెల్లించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు.జూన్ 12న పాఠశాలలు ప్రారంభం కానున్న నేపథ్యంలో విద్యార్థు లకు ఇంకుడు గుంతల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించాలని, చిన్న కాపర్తిని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని,ప్రస్తుతం ఉన్న ఉపాధి కూలీల సంఖ్యను పెంచాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.అనంతరం గ్రామ నర్సరీతో పాటు గ్రామంలో చేపట్టిన పలు అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు.కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ ఉపాధి కూలీలకు తాగునీరు,ఓఆర్ఎస్, టెంట్ల వంటి కనీస సౌకర్యాలు కల్పిస్తున్నామని,ఉపాధి హామీలో జిల్లాకు జాతీయ అవార్డు రావడం గర్వకారణమని చెప్పారు.మే 11 నుండి జూన్ 10 వరకు ప్రత్యేక ప్రచార రథాల ద్వారా జలసంచాయ్-జన్ భాగీదారిపై విస్తృత అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్ర మంలో స్పెషల్ కమిషనర్ లక్ష్మి,జాయింట్ కమిషనర్ నరసింహులు,డీఆర్డీఓ శేఖర్ రెడ్డి,జడ్పీ సీఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి,ఏపీడీ నరసింహారావు,తహసీల్దర్ విజయ్ కుమార్,ఆర్ ఐ జానీ షరీఫ్,ఎంపీడీవో మనోహర్, ఎంపీఓ కోటేష్,జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు మాధవి,గ్రామ సర్పంచ్ ఆవుల సుందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంజీయూ ఔట్‌సోర్సింగ్ నియామకాల్లో అక్రమాలు

## కలెక్టర్‌కు బీసీ విద్యార్థి సంఘం ఫిర్యాదు

**నల్గొండ టౌన్,మే 27,(విజన్ ఆంధ్ర)**



నల్గొండ జిల్లాలోని మహాత్మా గాంధీ యూనివర్సిటీలో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల నియామకం కొరకు ఏజెన్సీల ఎంపిక ప్రక్రియలో అక్రమాలు చోటుచేసుకున్నాయని బీసీ విద్యార్థి సంఘం,ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడయ్య యాదవ్ మాట్లాడుతూ,మహాత్మా గాంధీ యూనివర్సిటీ టెండర్ ఫారం దరఖాస్తులో 19వ నిబంధన ప్రకారం ప్రతి 100 ఔట్‌సోర్సింగ్ పోస్టులకు ఒక ఏజెన్సీని,100 దాటితే రెండో ఏజెన్సీని,200 దాటితే మూడో ఏజెన్సీని సెలెక్ట్ చేసి బాధ్యతలు అప్పజెప్పా లన్నారు.కానీ,ఎంజీయూ రిజిస్ట్రార్ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా సుమారు 215 పోస్టులను ఒకే ఏజెన్సీ అయిన భార్గవి గ్రాఫిక్స్ ఏజెన్సీకి కట్టబెట్టడం వెనుక రహస్యం ఏమిటో ప్రజలకు తెలియజేయాలని డిమాండ్ చేశారు.భార్గవి గ్రాఫిక్స్ వారు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇచ్చి దరఖాస్తు చేసుకున్న ప్రతి అభ్యర్థికి సమాచారం ఇవ్వకుండా,తాము సెలెక్ట్ చేసుకున్న కొంతమందికి మాత్రమే పరీక్ష నిర్వహించి, తాము అనుకున్న వ్యక్తులకే నియామక పత్రాలు అందజేయడం సమంజసం కాదన్నారు.ఈ విషయాలను ప్రశ్నించిన విద్యార్థి సంఘ నాయకులపై అక్రమ కేసులు పెట్టి నిర్బంధాలకు గురి చేయడం తగదని ఆగ్రహం వ్యక్తం చేశారు.19వ నిబంధన ప్రకారం100 పోస్టులకు ఒక ఏజెన్సీ చొప్పున మూడు ఏజెన్సీలకు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల ఎంపిక బాధ్యతలు అప్పగించాలి.భార్గవి గ్రాఫిక్స్ ఏజెన్సీ ఈ నెలలో చేపట్టిన ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల ఎంపిక అక్రమంగా జరిగింది,ఎంపికను పూర్తిగా రద్దు చేసి రీ-నోటిఫికేషన్ ఇచ్చి మెరిట్ గల నిరుద్యోగులకు న్యాయం చేయాలని బుధవారం కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు,ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సందాల శంబయ్య మాదిగ,ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు కోట ప్రసాద్ మాదిగ,బీసీ సంఘం నాయకులు రాజేష్,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# కడగండ్లు మిగిల్చిన వడగండ్ల వాన.. పరామర్శించిన ప్రజాప్రతినిధులు





## పలు మూగ జీవాలు మృతి,ఇండ్లు కూలీ నిరాశ్రయులైన పలు కుటుంబాలు

**చిట్యాల, మే 27(విజన్ ఆంధ్ర);**
మంగళవారం రాత్రి కురిసిన వడగండ్లతో కూడిన అకాల వర్షం, ఈదురు గాలులకు చిట్యాల మున్సిపాలిటీ పరిధిలో తీవ్ర ఆస్తి నష్టం జరిగింది. ఈదురుగాలుల ధాటికి పలుచోట్ల చెట్లు విరిగిపడటంతో పలు వార్డులలో విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి.దీనివల్ల విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో పాటు ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది.ఒకటో వార్డు శివనేని గూడెంలో బలమైన ఈదురుగాలులకు చెట్టు విరిగి ఎడ్ల పాపయ్య అనే రైతుకు చెందిన గొర్రెల పాకపై పడింది.ఈ ప్రమాదంలో సుమారు 5 నుంచి 6 గొర్రెలు, ఒక మేక అక్కడికక్కడే మృత్యువాత పడ్డాయి. మరో 10 నుంచి 15 గొర్రెలకు తీవ్ర గాయాలయ్యాయి.ఈ ఘటనలో పాక పూర్తిగా ధ్వంస మై,సుమారు రెండు లక్షల రూపాయల వరకు ఆస్తి నష్టం వాటిల్లి నట్లు బాధితుడు పేర్కొన్నాడు. రెండో వార్డులోనూ ఈదురుగాలుల తీవ్రతకు అనేక ఇళ్లపై రేకులు ఎగిరిపోవడంతో ప్రజలు ఇబ్బందులకు గుర య్యారు .ఘటన జరిగిన వెంటనే ప్రతినిధులు క్షేత్రస్థాయిలో పర్యటించి బాధితు లను పరామర్శించారు.ఎమ్మెల్యే వేముల సూచనల మేరకు జరిగిన నష్టాన్ని ఎంఆర్ఓ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు.బాధితులకు తక్షణమే ప్రభుత్వం తరపున నష్టపరిహారం చెల్లించాలని కోరారు.మరోవైపు, విద్యుత్ పునరుద్ధరణకు,రహదారులపై విరిగిపడిన చెట్లను తొలగించేందుకు ప్రజాప్రతినిధుల జెసిబి ని తెప్పించి విద్యుత్ శాఖ సిబ్బందితో కలిసి విద్యుత్ పునరుద్ధరణకు చర్యలు తీసు కున్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఏర్పుల పరమేష్ కుక్కల మోహన్,కో ఆప్షన్ సభ్యులు ఇమ్రాన్, నాయకులు పందిరి రమేష్, గుండెబోయిన సైదులు, ఎస్కే ఇబ్రహీం,పాటి దివాకర్ రెడ్డి,బొబ్బిలి రామిరెడ్డి,గాలి లింగయ్య,అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



త్రిపురారం మండలం, తుమ్మడం గ్రామంలోని శ్రీ నిధి ఫంక్షన్ హాల్ నందు నడ్డి సత్యం యాదవ్ -నాగలక్ష్మి దంపతుల కుమారులు భరత్ యాదవ్ - అఖిల్ యాదవ్ ల నూతన పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్రనాయకులు సాదంసంపత్‌కుమార్ హాజరైచిన్నారులను ఆశీర్వదించారు

# వడదెబ్బ మృతుల కుటుంబాలకు రూ.10 లక్షల పరిహారం ఇవ్వాలి

**చండూరు,మే 27 (విజన్ ఆంధ్ర):**వడదెబ్బతో మృతి చెందిన ఉపాధి హామీ కూలీల కుటుంబాలకు ప్రభుత్వమే 10 లక్షల రూపాయలు పరిహారం ఇచ్చి ఆదుకోవాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారీ ఐలయ్య డిమాండ్ చేశారు.బుధవారం చండూరు మండలం నెర్మట గ్రామంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల జనరల్ బాడీ సమావేశం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా నారీ ఐలయ్య హాజరై మాట్లాడుతూ తీవ్రమైన ఎండల కారణంగా 47 మంది వ్యవసాయ కార్మికులు వడదెబ్బకు గురై మరణించారని, వారి కుటుంబాలకు నష్టపరిహారం చెల్లించి ఉపాధి కల్పించాలని కోరారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి నేటి వరకు వ్యవసాయ కార్మికులకు కనీస వేతన జీవోను అమలు చేయలేదని,రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే నిత్యవసర వస్తువుల ధరల పెరుగుదలకు అనుగుణంగా కనీస వేతనం సవరించి కొత్త జీవో తెస్తామని చెప్పిందని, అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాల ఆరు నెలలు గడుస్తున్నా అమలు కాలేదని వెంటనే సవరించాలని డిమాండ్ చేశారు.దేశవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ ధరలను ఆరుసార్లు పెంచి సామాన్య ప్రజలపై అదనపు భారం మోపారని,దీని మూలంగా నిత్యవసర వస్తువుల ధరలు పెరిగి ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.ఎన్నికల ముందు ఇచ్చిన హామీలైన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద రూ.12 వేలు, మహిళలకు నెలకు రూ.2500, 57 ఏళ్లు నిండిన వ్యవసాయ కార్మికులకు రూ.5000 పెన్షన్ నేటికీ అమలు చేయలేదని, వెంటనే అమలు చేసి వ్యవసాయ కార్మికులకు తోడ్పాటు అందించాలని కోరారు.ఉపాధి హామీని తొలగించే కుట్రలో భాగంగా విబిజీ రాంజీ అనే కొత్త బిల్లు తెచ్చారని,దీంతో రాష్ట్రాలపై భారం పడి ఉపాధి కార్మికులు ఉపాధికి దూరమయ్యే ప్రమాదం ఉందని వెంటనే ఉపసంహరించాలని డిమాండ్ చేశారు.20 ఏళ్లుగా పనిచేస్తున్న ఉపాధి హామీ సిబ్బందిని కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి పర్మినెంట్ చేయాలని కేంద్రాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బండ శ్రీశైలం,సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు జెర్రిపోతుల ధనంజయ,వ్యవసాయ కార్మిక సంఘం చండూరు మండల కార్యదర్శి బల్లెం స్వామి,రైతు సంఘం మండల కార్యదర్శి ఈరటి వెంకటయ్య,నారపాక



నరసింహ,కొత్తపల్లి నరసింహ, రాచమల్ల లక్ష్మయ్య, ఆర్.సైదులు ,జె.రాజు,నారపాక శంకర్,బురుకుల కృష్ణయ్య, బురకల నవీన్,బురకల నగేష్, లక్ష్మమ్మ,యాదయ్య,నరసింహ, దశరథ, వెంకన్న, సైదులు,శ్రీశైలం, పర్వతాలు,ఈ.నరసింహ, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.